క్లుప్తంగా

గ్రీన్ చానల్ వేతనాలపై హర్షం

జగిత్యాలటౌన్: ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించేందుకు ఉత్తర్వులు జారీచేసిన సందర్భంగా శనివారం ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిసిన గ్రామపంచాయతీ ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం జారీచేసిన జీవో 51ని రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈవిషయంపై ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు. కార్యక్రమంలో కారోబార్ల సంఘం అధ్యక్షుడు భరణి, సంఘం నాయకులు కిరణ్, గంగాధర్, సురేందర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న కారోబార్లు

రాయికల్: గ్రామపంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై శనివారం కారోబార్లు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహిపాల్, జలేందర్, శ్రీనివాస్, శంకర్, ప్రశాంత్, నరేశ్, జశ్వంత్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల క్షీరాభిషేకం

పెగడపల్లి: చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేనేత అభయహస్తం పథకం ఏర్పాటు చేయడం పట్ల పద్మశాలీ సంఘం, చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ చిత్రపటాలకు పెగడపల్లిలో శనివారం క్షీరాభిషేకం చేశారు. చేనేత కార్మికులు, పద్మశాలీల సంక్షేమానికి కోసం రూ. 168 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వానికి తాము రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో చేనేత ఐక్య వేదిక క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ గాజుల గంగ మల్లేశం, నాయకులు గంగాధర్, గోపికృష్ణ, సత్తయ్య, నర్సయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసిన నాయకులు


పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

మల్యాల: మండల కేంద్రానికి చెందిన గాజుల మల్లేశంను మండల బీజేపీ అధ్యక్షుడిగా మల్లేశంను నియమిస్తూ బీజేపీ పార్టీ ఎన్నికల అధికారి కాశం వేంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మల్లేశం అన్నారు. కార్యక్రమంలో బింగి వేణు, సదా శివ రెడ్డి, నీలం రవి పాల్గొన్నారు.

దుంపేటలో సహకార సంఘం ఏర్పాటు చేయాలి

కథలాపూర్: మండలంలోని దుంపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు శనివారం వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. దుంపేటలో సహకార సంఘం ఏర్పాటు చేస్తే పక్క గ్రామాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు గంగారాం, సత్యనారాయణ, నరేశ్‌రెడ్డి, భూమయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరికి వెళ్తే ఇంట్లో విలువైన వస్తువులు ఉంచొద్దు

మెట్‌పల్లి: సంక్రాంతి పండుగకు ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే వారు తమ ఇంట్లో విలువైన వస్తువులను ఉంచవద్దని సీఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. ఊరికి వెళ్లే వారు పోలీస్‌స్టేషన్లలో సమాచారమిస్తే దొంగతనాలు జరగకుండా వారి ఇళ్లపై నిఘా ఉంచుతామన్నారు. విలువైన వస్తువులు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లల్లో గాని, రహస్య ప్రదేశాల్లో గానీ భద్రపర్చుకోవాలన్నారు. టూర్స్‌కు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో అప్‌డేట్ చేయవద్దని సూచించారు. అలాగే నిషేధిత చైనా మాంజాను ప్రజలు వినియోగించవద్దన్నారు. దీనిని విక్రయించే వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.




ఘనంగా గోదాదేవి- రంగనాథుల కల్యాణం

కథలాపూర్: మండలంలోని దూలూర్, చింతకుంట గ్రామాల్లో శనివారం గోదాదేవి-రంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివార్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేసి వేదికపైకి తీసుకువచ్చారు. సాంప్రదాయబద్ధంగా, అర్చకుల వేద మంత్రోచ్చారణాలతో కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కోరుట్ల రూరల్: మండలంలోని వెంకటాపూర్ గుట్టపై ఉన్న శ్రీ వేంకటేశ్వర ఆలయంలో గోదాదేవి-రంగనాథుల కల్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కన్యాదాతగా ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యంరావు దంపతులు వ్యవహరంచారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, మాజీ ఎంపీపీ తోట నారాయణ, తోట శారదా-లింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



మల్లాపూర్: మల్లాపూర్ మండలంలోని రాఘవపేటలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వర ఆలయంలో శనివారం శ్రీ గోధాదేవి-రంగనాయకుల కల్యాణంను అర్చకులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ముగ్గులు వేస్తున్న మహిళలు


భోగి మంటలు వేస్తున్న వెలమ సంక్షేమ మండలి సభ్యులు


సకినాలు పోస్తున్న విద్యార్థులు


బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సంక్రాంతి సందడి

జగిత్యాల: జగిత్యాల జిల్లాలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని సందడి నెలకొంది. పండగ రోజు ఇంటి ముందు అందమైన హరివిల్లు లాంటి ముగ్గులు వేయడానికి యువతులు, మహిళలు రంగులు కొనుగోలు చేయడంలో బిజీ అయ్యారు. అలాగే పిండివంటల్లో తల్లిదండ్రులకు సైతం విద్యార్థులు హాజరవుతునారు. బీటెక్, ఎంటెక్ చదువుతున్న విద్యార్థులు సైతం సకినాలు పోయడంలో బిజీబిజీగా ఉన్నారు. చిన్నారులు గాలిపటాలను ఎగురవేయడం కోసం బారులు తీరారు. పూజకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు. జిల్లా కేంద్రంలోని టవర్‌సర్కిల్ మొత్తం జనసంద్రంతో నిండిపోయింది.

జగిత్యాలటౌన్: పద్మనాయక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆటలు కోలాటం వేశారు. భోగి మంటలు వేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు కట్టెల పొయ్యిపై పాలు పొంగించి వేడుక జరుపుకున్నారు. కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


డూడూ బసవన్నల ఆటలు

యువత సన్మార్గంలో నడవాలి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల రూరల్: స్వామి వివేకానంద బోధనల స్ఫూర్తితో యువత సన్మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో స్వామీ వివేకానందా జయంతిని పురస్కరించుకొని శనివారం జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు.ముఖ్య అధితిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ యవత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు హరిస్మరణ రెడ్డి, కార్యదర్శి బొడ్ల శ్రీనివాస్, ప్రబంధ కారిణి అధ్యక్షుడు డాక్టర్ వేముల రవికిరణ్, రాజగంగాధర్, ప్రధానాచారి వెంకటేశ్, ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన ఎమ్మెల్యే

ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లిరూరల్: ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌లో ఓపెన్ జిమ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, నాయకులు జగన్, రాజారెడ్డి, కార్యదర్శి ప్రశాంత్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల రూరల్: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నూతన కార్యవర్గంను శుక్రవారం రాత్రి ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా సాల్మాన్ రాజ్, కార్యదర్శిగా బండా రాజవీర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సదయ్య, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడిగా మిడిదొడ్డి సతీష్, కార్యదర్శిగా ముదుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండి రమేశ్, ఇతర కార్యవర్గంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

- **బీజేపీ మండలాధ్యక్షుడిగా మారుతి**

కథలాపూర్: బీజేపీ మండల అధ్యక్షుడిగా సిరికొండ గ్రామానికి చెందిన మల్యాల మారుతి ఎన్నికైనట్లు ఆ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ శనివారం ప్రకటించారు. అధ్యక్ష పదవి కోసం 8 మంది నాయకులు దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుల పరిశీలనతో పాటు పార్టీకి అందించిన సేవలను పరిగణనలోకి తీసుకుని మారుతిని అధ్యక్షుడిగా ప్రకటించినట్లు జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు.

- **మహిళలకు సన్మానం**

మేడిపల్లి: గ్రామాల్లో వివిద విభాగాల్లో సేవలు అందిస్తున్న ఫ్రంట్ వారియర్ మహిళలపే బాం సేప్ మహిళ క్షేమం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీమారం జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం సన్మానించారు. కార్యక్రమంలో బాంసేప్ జిల్లా ఇన్‌చార్జి రెవెల్లి రవీందర్, నల్ల పురుషోత్తం, దయ్య రఘువీర్, సమాజ సేవకులు గుగ్గిళ్ల రవిగౌడ్, ఎర్దండి భూమయ్య, పిట్టల నారాయణ, బద్దం వినోద్, నల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

- **బాధిత కుటుంబాలకు పరామర్శ**

సారంగాపూర్: మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాంపర్తి లింగన్న శనివారం మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. పోచంపేటలో ఓ మహిళ మృతిచెందగా ఆ కుటుంబాన్ని ఎమ్మెల్సీ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు బొడ్డుపల్లి రాజన్న, కోల శ్రీనివాస్, ఆకుల రాజిరెడ్డి ఉన్నారు.

సర్పంచ్ కప్ క్రికెట్ టోర్నమెంట్

కొండగట్టు: కొడిమ్యాల మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమతా నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. మండల స్థాయిలో నిర్వహించే ఈ టోర్నీలో 22 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేత జట్టుకు రూ. 20వేలు, రన్నరప్ జట్టుకు రూ.10 వేల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు మమత తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ సల్మాన్, కృష్ణంరాజు, అఖిల్, గాజుల నరేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

- **శాస్త్రి సేవలు చిరస్మరణీయం**

మెట్‌పల్లి: దివంగత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయమని పలువురు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మార్గం గంగాధర్, పన్నాల మాధవరెడ్డి, జాజాల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

- **బ్లాక్ లెవల్ స్పోర్ట్స్‌మీట్ లో లక్ష్మీపూర్‌కు ద్వితీయ స్థానం**

జగిత్యాలజోన్: మేరా యువభారత్ తెలంగాణ స్టేట్ బ్లాక్‌లెవల్ స్పోర్ట్స్‌మీట్‌లో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో లక్ష్మీపూర్‌కు రెండోస్థానం దక్కింది. ఈ కార్యక్రమాన్ని నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వెల్గటూర్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో రెండోస్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపూర్ మాజీ ఉపసర్పంచ్ పన్నాల రఘు, గ్రామస్తులు వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు.

ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి


ఓబన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అధికారులు

జగిత్యాలటౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతిని శనివారం జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లత, డీఆర్‌డీఏ పీడీ రఘువరన్, బల్దియా చైర్మన్ అడువాల జ్యోతి, ఒడ్డెర సంఘం ప్రతినిధులు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం


మాట్లాడుతున్న సీఐ నిరంజన్‌రెడ్డి

కథలాపూర్: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం కథలాపూర్ మండలకేంద్రంలో కళాధార పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు. 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గడ్డం భూమారెడ్డి, డైరెక్టర్ దివాకర్‌రెడ్డి, హెచ్‌ఎం కమలాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆటలతో స్నేహభావం పెంపొందుతుంది

మల్యాల: ఆటలతో స్నేహభావం పెంపొందటంతోపాటు గెలుపోటములను సమానంగా తీసుకునే మానసిక స్థైర్యం పెంపొందుతుందని మల్యాల సీఐ నీలం రవి అన్నారు. మండల కేంద్రానికి చెందిన వడ్డెపల్లి శశాంక్, వడ్డెపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వడ్డెపల్లి అనురాధ స్మారక క్రికెట్ టోర్నమెంట్ మల్యాల మండల ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌ను సీఐ నీలం రవి, ఎస్సై నరేశ్‌కుమార్, స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరకత ధారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో మిట్టపల్లి సుదర్శన్, దారం ఆదిరెడ్డి, బద్దం తిరుపతి రెడ్డి, బొట్ల ప్రసాద్, పోతరాజు శ్రీనివాస్,పృథ్వీరాజ్ పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నీ ప్రారంభించిన సీఐ, ఎస్సై, నాయకులు

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలి

మెట్‌పల్లి: వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ గెలిచేలా కృషి చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. బీజేపీ పట్టణాధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన బొడ్ల రమేశ్ శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మరోసారి అవకాశం ఇచ్చినందుకు ఆయన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. మెట్‌పల్లిలో బీజేపీ మరింత పటిష్ఠం చేసి.. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఎంపీ సూచించారు.

సెల్‌ఫోన్ అప్పగింత

పెగడపల్లి: మండలంలోని బతికపల్లికి చెందిన పారండ్ల అజయ్ అనే వ్యక్తి సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మేరకు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి శనివారం అందజేసినట్లు ఎస్సై సీహెచ్ రవికిరణ్ తెలిపారు. కార్యక్రమంలో పీసీ ఎల్లయ్య పాల్గొన్నారు.

కేజీబీవీలో సంక్రాంతి సంబరాలు

రాయికల్: మండలంలోని ఉప్పుమడుగు కేజీబీవీలో శనివారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.అందరూ కలిసి సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా జరిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శోభారాణి పాల్గొన్నారు.

'త్వరలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారు'

జగిత్యాల: ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో గుండాయిజం చెలాయిస్తున్నారని మాజీ జెడ్పీచైర్‌పర్సన్ వసంత అన్నారు. శనివారం యాదిద్రి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారన్నారు. వెంటనే కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

రీయింబర్స్‌మెంట్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న వైద్యుడు కల్యాణ్‌కుమార్

జగిత్యాల: రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ దంతవైద్య నిపుణులు కల్యాణ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో పెన్షనర్స్ రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల కోసం ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలున్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగరాజం పాల్గొన్నారు.


ఘనంగా కుడారై ఉత్సవం

కోరుట్ల: పట్టణంలోని అతి పురాతన శ్రీ వేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం కుడారై ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తిరుప్పావై సేవ, కలశ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో అండాళ్ గోష్టి బృందం, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కుడారై ఉత్సవం నిర్వహించారు. అర్చకులు జగన్మోహనచారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 201 కలశాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రఘునాథ్, సామల్ల లావణ్య, వేణు, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కొప్పుల పరామర్శ

పెగడపల్లి: మండలంలోని రామబద్రునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు కుమారుడు కోటేశ్వర్‌రావు, సుద్దపల్లి గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆత్మకూరి లక్ష్మన్ తండ్రి లింగయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట విండో చైర్మన్ రమణారావు, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ తిరుపతినాయక్, నాయకులు ఉన్నారు.

'జువ్వాడి' పరామర్శ

మల్లాపూర్: మండలంలోని రాఘవపేట, చిట్టాపూర్, గుండంపల్లి గ్రామాల్లో పలు కుటుంబాలను శనివారం పీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్లు అంతడుపుల పుష్పలతనర్సయ్య, పోన్నాల అంజిరెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, నాయకులు అంతడుపుల నర్సయ్య, గంగాధర్, కొత్తపెల్లి రాజేందర్, వెంచిరాల చిన్నారెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.